క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్‌లోని 132/11 విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని రకాల కేటగిరిలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్: మే డే వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 7న భువనగిరిలో జరిగే కార్మిక గర్జన నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సభకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు ఎండి పాషా, భాగ్య, సురేందర్, మాయ కృష్ణ, సోములు, ఈశ్వర్ ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న గీత కార్మికులు

మోత్కూరు : ప్రమాదవశాత్తు మృతిచెందిన గీత కార్మికులకు రూ.5 లక్షలు బీమా పథకం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పబ్బు వెంకన్న, గుండు యాదయ్య, తండ యాదయ్య, సూదగోని వీరస్వామి, గనగాని రాములు, గనగాని యాదయ్య, గనగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి



డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

అడ్డగూడూరు : ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫేషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి వీరన్న అన్నారు. గురువారం ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫేషనల్ అసోసియేషన్ డైరీ , క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నారబోయిన వెంకటేశం దొంతరబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి కృష్ణ వెంకన్న, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బాలరాజు, నాగరాజు, సుధాకర్ , కృష్ణ , నరసింహ మల్లేష్, రాములు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఆలేరురూరల్ : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గొర్రెల కాపారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏడీఏ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్. చైతన్య, చుక్కల బాలయ్య, పిక్క శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, స్వామి, శ్రవణ్, మహేష్ పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేయాలి

బీబీనగర్: పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం గొల్లగూడెం నుంచి భట్టుగూడెం వరకు పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సోలిపురం దాస్‌రెడ్డి(70) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి రూ. 30వేల ఆర్థికసాయాన్ని గురువారం పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహ్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

ఇరుకు వంతెనలు.. మూల మలుపులు

- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న తుర్కపల్లి- జగదేవ్‌పూర్ రోడ్డు
- పలు చోట్ల కూలిన కల్వర్టులు
- కానరాని ప్రమాద హెచ్చరిక బోర్డులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



ప్రమాదకరంగా వీరారెడ్డిపల్లి ఘాట్ రోడ్డు మూలమలుపు



తిర్మలాపూర్ వద్ద కూలిన కల్వర్టు

తుర్కపల్లి: తుర్కపల్లి నుంచి సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌కు వెళ్లే రహదారి గుండా అనేక ఇరుకైన వంతెనలు, మూలమలుపులు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా యాదాద్రిభువనగిరి జిల్లాలను కలిపే లింకు రోడ్డు కావడంతో ఈ రోడ్డు నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. జగదేవ్‌పూర్‌లోని పీర్లపల్లి నుంచి మండలంలోని వీరారెడ్డిపల్లి, తిర్మాలపూర్, వాసాలమర్రి, తుర్కపల్లి వరకు అనేక ఇరుకు వంతెనలతో పాటు మూలమలుపులు ఉండడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఎక్కువ ప్రమాదాలు ఇక్కడే..

మండలంలోని తిర్మలాపూర్, వాసాలమర్రి గ్రామాల వద్ద ఇరుకైన కల్వర్టులు ఉండడంతో వాహనాలు ప్రమాదాలకు గురై కల్వర్టు పక్కన ఉన్న లోయలో పడిపోతున్నాయి. అదేవిధంగా వీరారెడ్డిపల్లి శివారులో ఘాట్ రోడ్డు వద్ద మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ ఘాట్ రోడ్డును జగదేవ్‌పూర్ నుంచి వచ్చే భారీ వాహనాలు ఎక్కలేక వెనక్కి వస్తు రోడ్డు పక్కన ఉన్న లోయల్లో పడిపోతున్నాయి. తుర్కపల్లి నుంచి జగదేవ్‌పూర్‌కు వెళ్లే వాహనాలు ఈ ఘాట్ రోడ్డు పైన వేగంగా వెళ్లడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఘాటు రోడ్డుకు ఇరువైపుల రక్షణ గోడల ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఇరుకు వంతెన విస్త రించడంతో పాటు రహదారి వెంట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలన్న ఆలోచన ఏ ఒక్కరికీ కలగడం లేదని ప్రమాదాలు సంభవించినప్పుడే హడావిడి చేస్తారు తప్పితే ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారమార్గాలు చూపాలని పలువురు కోరు తున్నారు.

కల్వర్టులు నిర్మించాలి



తుర్కపల్లి నుంచి జగదేవ్‌పూర్ రహదారి వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రహదారిపై ఉన్న కల్వర్టులు కూలిపోయాయి. నూతన కల్వర్టులు నిర్మించి ప్రమాదాలు అరికట్టాలి. అదేవిధంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని కోరుతున్నాం.

–ఇమ్మడి మల్లప్ప, సర్పంచ్, ముల్కలపల్లి

ప్రమాదాలను అరికట్టాలి



వీరారెడ్డిపల్లి ఘాట్‌రోడ్డుకు ఇరు వైపుల రక్షణ గోడలు లేక పోవడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. భారీ వాహనాలు ఘాట్ ఎక్కలేక వెనక్కివచ్చి లోయల్లో పడిపోతున్నాయి. ఘాట్ రోడ్డును వెడల్పు చేసి, రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని కోరతున్నాం.

–అనుమూల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్, గంధమల్ల

రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలి



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరహార దీక్ష గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్ మాట్లాడుతూ పట్టణంలో 35 రోజలుగా అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైల్వే గేటు దాటే సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే గేటు దాటుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోక పోవడానికి నిరసనగా శనివారం ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమానికి పార్టీ నాయకలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అండర్‌పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్ బందె శుభాష్, నాయకులు దశరథ, మహేష్, కటకం రాజు, తోట మల్లయ్య, పస్తం ఆంజనేయులు, రమేష్, రాజయ్య, చంద్రశేఖర్, మురళి, మైదం భాస్కర్, లక్ష్మణ్, నర్సింగరావు పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం



సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని లక్ష్మీనర్సింహ్మాస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం వేదపండితులతో సుదర్శన హోమం నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యావాచానం, మూలమంత్ర హావనం, ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమం, బలిహారణం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, వార్డు సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూరు(ఎం): పల్లెర్లలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

ఆత్మకూరు(ఎం): కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి కోరారు. మండలంలోని పల్లెర్లలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కల్పన, డీఈఓ శ్రావణి, సిబ్బంది పాష, జయలక్ష్మి, ధనలక్ష్మి, సునిత ఆశ కార్యకర్తలు కవిత, రమ్మ, జ్యోతి, రేణుక, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యులు యాదగిరి, సర్పంచ్ రాజేంధర్, ఎంపీటీసీ అండాలు అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్య బృందానికి సన్మానం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం గురువారం ముగిసింది. శిబిరంలో సేవలందించిన వైద్య బృందాన్ని వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



గ్రామ దేవతల విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా గణపతి హోమం నిర్వహించారు. అనంతరం గ్రామ దేవత విగ్రహాలను ట్రాక్టర్‌పై గ్రామంలోని వీధుల గుండా డప్పు చప్పుళ్లతో, భజన బృందాల కోలాహలం మధ్యన ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, మాజీ ఎంపీపీ హేమలత, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధే ధ్యేయం



వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

చండూరు : గట్టుప్పల మండలంలోని చేనేత కార్మికుల అభివృద్ధే ధ్యేయంగా మంత్రి కేటీఆర్ ముందుకు సాగుతున్నారని ఆయన వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంతో కలిసి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల, తేరట్‌పల్లి రెండు చేనేత క్లస్టర్లకు కలిపి గతంలో మంత్రి కేటీఆర్ రూ.2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేశారని, ఆ నిధులను ప్రస్తుతం రూ.3 కోట్ల 5 లక్షలకు పెంచారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గట్టుప్పలను చేనేత మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, డీఓ రంజిత్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, మాజీ సర్పంచు కర్నాటి అశోక్, సత్తయ్య, తుకారం తదితరులు ఉన్నారు.

హెల్త్ కార్డులు అందజేయాలని వినతి

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండలంలోని చేనేత కార్మికులకు జియో ట్యాగ్, వర్క్ షెడ్, హెల్త్ కార్డులు అందించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్‌కు చేనేత సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. చేనేత కార్మికులు నేసిన చీరలు నిల్వ ఉంచకుండా కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో చెరుపల్లి కృష్ణయ్య, రాము, అశోక్, యాదయ్య, మాణిక్యం, స్వామి, అంజయ్య, శ్రీహరి ఉన్నారు.

వారాంతపు సంత.. ట్రాఫిక్ చింత

- వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం కరువు
- రోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న వాహనాలతో ట్రాఫిక్ జామ్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రోడ్డుపై నిలిచిన వాహనాలు

రాజాపేట : మండలకేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు సంత వాహనదారులకు, స్థానికులకు ఇబ్బందిగా మారుతోంది. సంతకు మండలం నుంచే కాకుండా జగిదేవపూర్, బచ్చన్నపేట, ఆలేరు, జనగాం, బచ్చన్నపేట, యాదగిరిగుట్ట, మండలాలకు చెందిన వ్యాపారులు వస్తుంటారు. ఈ సంతలో కూరగాయలు, బట్టలు, పండ్లు, నిత్యావసర సరుకులు, చేపలు, గాజులు, చెప్పులు, గృహోపకరణ వస్తువులు, తినుబండారాలను తీసుకొచ్చి వ్యాపారస్తులు విక్రయిస్తుంటారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సంత రాత్రి 7 వరకు కొనసాగుతుంది. సంతకు వచ్చే వారు, అటుగా వెళ్లే కార్లు, బైక్‌లతో రోడ్డంతా కిక్కిరిసిపోతోంది. దీంతో సంత జరిగే రోజు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

వాహనాల పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో..

మండల కేంద్రంలో జరిగే సంతరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వినియోగదారులకు తమ వాహనాలు నిలిపేందుకు సరైన పార్కింగ్ స్థలం లేదు. షాపింగ్‌కు వచ్చిన వారు తమ వాహనాలను రోడ్ల పైనే పార్కు చేయడంతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అటుగా వెళ్లే బస్సులు ప్రధాన రహదారిపైనే నిలిపేస్తున్నారు. గంటల తరబడి వాహనాలు ఎటూ వెళ్లే మార్గంలేక నానా ఇబ్బందులు తప్పడంలేదు. సంత రోజు ప్యాసింజర్ ఆటోలను గ్రామంలోకి రానివ్వకుండా చూడడంతో పాటు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపకుండా చూస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

ప్రతి గురువారం నిర్వహించే సంతకు వచ్చే వారు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వాహదారులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం కేటాయించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం.

– పుప్పాల నరేష్, సోమారం

జేపీఎస్‌ల సమ్మెకు పలువురి సంఘీభావం



వలిగొండ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం : ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యదర్శులు



యాదగిరిగుట్ట : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



ఆత్మకూరు(ఎం): సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

భువనగిరి : భువనగిరి జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సమ్మెకు వైఎస్సార్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహార్ సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుర్వి వెంకటేష్, షకీల్, సాయినివాస్, వాహెద్, రాకేష్, రమేష్, నేహాల్, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, పద్మారెడ్డి, లోకేష్, అనిల్, ఉమారాణి,కవిత, మంజుల పాల్గొన్నారు.

రామన్నపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీలు చేపట్టిన సమ్మెకు గురువారం ఆమె మద్దతు తెలిపారు. వారితో కలిసి బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఆమెవెంట నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, పావిరాల నర్సింహయాదవ్, మండలఅధ్యక్షుడు మేడి సంతోష్, గూని రాజు, సామాజిక కార్యకర్త వేముల సైదులు ఉన్నారు. నిరసన కార్యక్రమంలో జేపీసీ జిల్లాకార్యదర్శి వీసం నరేందర్, ఉపాధ్యక్షురాలు స్వరూప, జిల్లా బాధ్యులు రమేష్, రసూల్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శిరీష, అయ్యప్పరెడ్డి, పవన్‌కుమార్, వేణు, నరేష్, రమాదేవి, మహేష్, పావని, లావణ్య, ఉమాశంకర్, వెంకటేష్, విఠల్, సుధ, ఉపేందర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. జిల్లా పరిషత్ సీఈఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగాంది. సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నందాల సాయికుమార్, అశోక్, శ్రీనివాస్, రాజశేఖర్, కోటేష్, ప్రత్యూష, స్వాతి, ఉజ్వల, మల్లేష్, శిధర్‌రెడ్డి, సోఫియా తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెకు సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి సంఘీభావం తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసిన నిరసన తెలిపారు. సమ్మెలో ఆ సంఘం జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్, మండల కమిటీ అధ్యక్షుడు అమరేందర్, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ మమత, సుభాష్, పాండు, గౌరవ అధ్యక్షుడు నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సిహెచ్ సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ముగ్గులు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రజిత, మాధురి, అరుణ, సుమలత, సునిత, అంజలి, సుష్మ, శివకుమార్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పరమేష్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, నర్సింహ, నరేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెకు గ్రామ పంచాయతీ సిబ్బంది మద్దతు తెలిపారు. అనంతరం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంచుగట్ల కృష్ణయ్య, మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ ,నరేష్, వెంకటేష్, శ్రీశైలం, గిరిబాబు, చంద్రశేఖర్ , స్వామీ ,ఉదయ్, శైలజ భాగ్యలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనతాల అశోకరెడ్డి, పాలు నాగయ్య, నాగరాజు, కార్యదర్శులు వీసం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శివ, సురేశ్, హుస్సేన్, చంద్రమౌళి, రమేష్, శ్రీశైలం, విజయ్ , మౌనిక, సుప్రియ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెకు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఏర్వ హేమంత్‌రెడ్డి, దీరావత్ హరినాయక్, రాంపల్లి మహేష్, తిరుమల కవిత వెంకటేష్, యంజాల కల సత్యనారాయణ సంఘీబావం తెలియజేశారు. కార్యక్రమంలో భాను, వెంకటరమణ, పాపయ్య, తిరుపతి రెడ్డి, స్వప్న, హేమలత, రవికుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెకు పలువురు ఎంపీటీసీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. సమ్మెకు పలువురు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, సర్పంచ్ రాంరెడ్డి, బి.వెంకన్న, విజయ్‌కుమార్, నారాయణ, అంజయ్య, సోమన్న, నర్సింహులు, శ్రీనివాస్‌చారి, రాజు, బాలలక్ష్మి, ప్రియాంక, విజయ, సరిత పాల్గొన్నారు.



భూదాన్ పోచంపల్లి : ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు



రామన్నపేట : సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న మేడి ప్రియదర్శిని



బొమ్మలరామారం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఎంపీటీసీలు, సర్పంచ్‌లు

డీఆర్‌సీసీ షెడ్ నిర్మాణ పనుల పరిశీలన



షెడ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (డీఆర్‌సీసీ) షెడ్, రూ.2.50 లక్షలతో నిర్మిస్తున్న కన్‌స్ట్రక్షన్ అండ్ డిమోలిషన్ వేస్ట్ షెడ్ నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి పరిశీలించారు. త్వరితగతి పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మున్సిపల్ ఏఈ శ్రీరాములు, రాజేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలకేంద్రానికి ధ్యానబోయిన యాదగిరికి రూ. 19, 500లు, కాసుల ముత్యాలుకు రూ.6, 500ల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుసం రమేష్, మామిళ్ల రత్నయ్య, ఎమ్మె లింగస్వామి, ఐటిపాముల సత్యనారాయణ, సోమనబోయిన సతీష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

14వ రోజుకు చేరిన రిలే దీక్షలు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 14వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, ఉప సర్పంచ్ ఆకుల అనిల్, పోగుల సుధాకర్‌రెడ్డి, నందిపాటి వెంకన్న, మునుకుంట్ల మల్లయ్య, లక్ష్మయ్య, యాదయ్య, శంకరయ్య, ముత్తయ్య, శేఖర్, లచ్చయ్య, వెంకన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు